తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి

మంగళవారం

27 ఆగష్టు 2024

పేజీలు : 08

Follow :


# ప్రభుత్వ దవాఖానల్లో ఔషధాల కొరత..

- నిరుపేదలకు పెరిగిన ఆర్థిక భారం..
- భారీగా సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ మందుల దుకాణాలు..
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పెరిగిన రోగులు తగ్గిన మందులు సరఫరా..










**మణుగూరు, ఆగష్టు 26 (జనంసాక్షి):**తెలంగాణలో మందుల కొరతతో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి రోజురోజుకు దిగ జారుతోంది ప్రభుత్వం ఔషధాలు సరఫరా చేయకపోవడంతో ప్రైవేట్ దుకాణాలు భారీగా సొమ్ము చేసు కుంటున్నాయి. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భారం పెరుగుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాలు సరఫరా చేసే సంస్థలు రెండు నెలలుగా మందులు అరకొడిగా పంపించడం వల్ల తీవ్ర కొరత ఏర్పడింది. సీజనల్ వ్యాధులు సమయములో అమేక్సీసిలిన్ ప్లస్, క్లారమ్ఇంజక్షన్లు యాంటీబయాటిక్ సిట్రోజెన్ యాంటీరెంటఫ్, మల్టీ విటమిన్స్, జలుబు సిరప్స్, పెయిన్ కిల్లర్స్, రక్త నిధి, రక్త కణాల పరీక్షల సిపిఓ సంబంధించినవి లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మణుగూరు శివలింగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 20 సబ్ సెంటర్లలో 75 వేలమంది రోగులు రోజువారిగా ఆసుపత్రికి వస్తున్నారు. మణుగూరు, కరకగూడెం పినపాక అశ్వాపురం మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఔషధాల కొరత వల్ల ప్రజారోగ్య సంరక్షణ సంక్షోభంలో పడేస్తుంది. మిగతా 2లో..

# జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలి

- జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే బాధ్యత మాదే
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**పాల్వంచ, ఆగస్టు 26 (జనంసాక్షి):** పాత్రికేయులు నిజాలను నిర్భయంగా రాయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాల్వంచలో జెన్కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా నిర్మించిన ప్రెస్‌క్లబ్‌ను పొంగులేటి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి సోమవారం ప్రారంభించారు.

వార్తా మెయిన్ పేజీలో..



# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక వరం..

## చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం..

**బూర్గంపహాడ్ ఆగష్టు 26 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) వరంలాంటిదని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ లోని సంత ఆవరణలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం 34 మందికి రూ. 14లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మిగతా 3లో..







# ప్రభుత్వ దవాఖానల్లో ఔషధాల కొరత..

**ఔషధాల కొరత:**
ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం లభించినప్పటికీ సరైన ఔషధాలు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు తగిన వైద్యం పొందలేక ఇబ్బందులు పడతున్నారు. దీని వల్ల రోగుల ఆరోగ్యం మరింత క్షీణించవచ్చు. జబ్బు తీవ్రత పెరిగి ప్రాణాపాయం జరగవచ్చును కొంతమంది రోగులకు తక్షణమే చికిత్స అవసరం ఉంటే ఔషధాలు లేకపోవడం వల్ల వారి ప్రాణాలకు ముప్పు కలగవచ్చు.

**నిరుపేదలకు ఆర్థిక భారం:**
ప్రభుత్వం ఆసుపత్రిలో ఉచితంగా ఇచ్చే ఔషధాలు అందుబాటులో లేకపోతే, పేద రోగులు బహుళ ఖర్చుతో ప్రైవేటు మెడికల్ స్టోర్లలో ఔషధాలు కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఇది వారి ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తుంది.ఔషధాలు లభించని పరిస్థితుల్లో పేషెంట్లు ప్రభుత్వ ఆసుపత్రులలో రోగ బాధతో మనోవేదనకు గురవుతారు. దీంతో వారు ఇతర ఆసుపత్రులకు వెళ్లాల్సి రావడం, అవి కూడా ఖర్చుతో కూడుకున్నవి కావడం వల్ల ఆర్థిక సమస్యలు ఎదురవుతాయి. వాటిని అధిగమించాలంటే ప్రభుత్వాసుపత్రిలో ఎప్పటికప్పుడు ఔషధాల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది ఔషధాలు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలలో ఆసుపత్రులపై విశ్వాసం కోల్పోవడం జరుగుతుంది.

**కొరవడిన పర్యవేక్షణ:**
ప్రభుత్వం సరఫరా చేసే మందులు లేకపోవడం వల్ల వైద్యులు ఇతర మందులు రాయడం వల్ల  అవి బయట దుకాణాల్లో లభ్యం కావడం లేదు. సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వ్యాధులు ఉన్న రోగులు ఎక్కువగా వస్తుంటారు. వారికి ఔషధాలు అందుబాటులో లేకపోవడంతో సమస్య జఠిలంగా మారింది. రాత్రిళ్ళు వచ్చే రోగులకు సరైన మందులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. వైద్యులు ముందుగానే గమనించి మందులను ఏర్పాటు చేయాల్సి ఉంది. పర్యవేక్షణ కొరవడడం తో వైద్యులు మందు లేవని చేతులెత్తేశారు. వంద పడకల ఆసుపత్రులతో పాటు మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఔషధాల కొరత ఎక్కువగా ఉంది. మండల కేంద్రాలలో మందులు అడిగితే మా వద్ద లేవని వైద్యులు చెబుతున్నారు. గట్టిగా నిలదీస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకోమని చెబుతున్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి
# బోనాల ఉత్సవాలు

- ఖుదాబక్షపల్లి గ్రామంలో దళిత కాలనీలో సొంత ఖర్చులతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణ దాత
- మునుగోడు నియోజకవర్గ ఫ్లోర్ లీడర్ మాజీ జిల్లా ప్రాదేశిక సభ్యులు పాశం సురేందర్ రెడ్డి




**మర్రిగూడ, ఆగస్టు 25,( జనంసాక్షి):**
దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత  కలుగుతుందని మునుగోడు నియోజకవర్గ ఫ్లోర్ లీడర్ మర్రిగూడ మాజీ జిల్లా ప్రాదేశిక సభ్యులు పాశం సురేందర్ రెడ్డిఅన్నారు ,ఈ సందర్భంగా మర్రిగూడ మండలం ఖుదబక్షపల్లి గ్రామంలో గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన ముత్యాలమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ఘనంగా ఆదివారం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై బిసి  మరియు దళిత కాలనీలో కొలువై ఉన్న ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకొని బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ,గతంలో గ్రామ దళిత వాడ లో తన సొంత ఖర్చులతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు,ఈ సందర్భంగా గ్రామస్తులు పాశం సురేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా  ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ అమ్మవారి ఆశీర్వాదాం తో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని కోరారు భవిష్యత్తులో గ్రామంతో పాటు మండలాన్ని  మరింత అభివృద్ధి కి కృషి  చేయనున్నట్లు ఆయన తెలిపారు గ్రామంలో ప్రజలు ఊరేగింపు గా పోత రాజుల ఆటలతో భక్తి శ్రద్దలతో  బోనాలను తీసి అమ్మవారికి సమర్పించారు,ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మ గిరీష్, పందుల పాండు గౌడ్,  యాదమ్మ, జావీద్, నాగరాజు, కారింగు నర్సింహా, శేఖర్, జంగయ్య, బొడ్డుపల్లి సైదులు, పాండు . మరియు యువజన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభాలు, స్ట్రీట్ లైట్ వైరు వేయాలని వినతి



**భద్రాచలం, ఆగస్టు 26 (జనంసాక్షి):** పట్టణంలోని 4వార్డు పరిధిలో కాలేజీ గ్రౌండ్ వెనుక రామచంద్ర కాలనీలో ఉన్న స్తంభాలకు స్ట్రీట్ లైట్ వైరు వేయాలని, ఆర్ రాముడు  ఇంటిముందు రెండు కొత్త స్తంభాలు, గొల్ల బజార్ నుండి ముత్యాలమ్మ తల్లి గుడికి వెళ్లే సందులో రెండు కరెంటు స్తంభాలు వేయాలని సోమవారం ప్రజావాణి లో భాగంగా సబ్ ఇంజనీర్ రాజారావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు, 4వ వార్డు మాజీ మెంబర్ బండారు శరత్ బాబు పై సమస్యలు పరిష్కరించాలని సబ్ ఇంజనీర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కే సమ్మయ్య, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, వై శ్రీనివాసరావు, రామకృష్ణ, కే శ్రీనివాసరావు, డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టిడబ్ల్యూజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సట్టు. శ్రీనివాస్



నేరేడుచర్ల (జనంసాక్షి) :
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నవ తెలంగాణ రిపోర్టర్ సట్టు. శ్రీనివాస్ నియమితులైనట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో ఉచిత విద్య అందించేలా చూడాలని, నూతన హెల్త్ కార్డులు జారీ చేయాలని, హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పటల్లో పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న కాలంలో జర్నలిస్టుల సమస్యల పైన జిల్లా, రాష్ట్ర, జాతీయ కమిటీ పిలుపు మేరకు పోరాడుతామన్నారు. తన నియామకం పట్ల తోటి జర్నలిస్టులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు.

## షరతులు లేని రుణమాఫీ అమలుచేయాలి..

### నేటి కలెక్టరేట్ ధర్నా ని జయప్రదం చేయండి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మినేని సుధాకర్

**పెనుబల్లి: ఆగస్టు 26 (జనంసాక్షి )**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 2లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ డిమాండ్ చేశారు, సోమవారం  లింగగూడెం గ్రామం లో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షల రుణమాఫీ కేవలం 50శాతం మాత్రమే పూర్తవగా ఖమ్మం జిల్లాలో 30శాతం మాత్రమే అమలైందన్నారు,జిల్లాలో 3,71,152 మంది రైతులకు గాను 1,15,343 మంది రైతులు మాత్రమే రుణమాఫీ నుంచి విముక్తులయ్యారని దీంతో మిగిలిన రైతులు తీవ్ర నిరాశ, ఆందోళనకు గురవుతున్నారన్నారు,రేషన్ కార్డు, పట్టాదారు పాసు బుక్, పీఎంకిసాన్ నిబంధనలు, రూ. 2లక్షల పైబడి ఉన్న మొత్తం చెల్లిస్తేనే రుణమాఫీ వర్తిస్తుందనే నిబంధనల వల్ల లక్షలాది మంది రైతులు రుణమాఫీకి దూరమవుతున్నారన్నారు, అర్హులైన ప్రతి రైతులకు రుణమాఫీ తప్పక చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా, వ్యవసాయాధికారులకు దరఖాస్తులు చేసుకుంటున్నా, ఎప్పుడు రుణమాఫీ అవుతుందో స్పష్టత లేదన్నారు. రేషన్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, పిఎంకిసాన్ నిబంధనలు లాంటి షరతులు ఎత్తివేసి అందరికీ రుణమాఫీ అమలు చేయాలని, రూ. 2లక్షల పైబడి ఉన్న రుణం మొత్తం చెల్లించాలనే నిబంధనల నడలించాలన్నారు, పహణీ పై ఇచ్చిన పంట రుణాలు, చనిపోయిన రైతుల పంట రుణాలను కూడా బేషరతుగా రద్దుచేయాలన్నారు. నిర్దిష్ట సమయంలో కుటుంబ నిర్ధారణ, సాంకేతిక సమస్యలు పరిష్కరించి అందరికి రుణమాఫీ పూర్తి చేయాలన్నారు,ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు రైతు రుణమాఫీ షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు రైతులు అధిక సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లో పెనుబల్లి పి ఎ సి ఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య,వట్టం శ్రీను,పుల్లయ్య,తదితరులుపాల్గొన్నారు.

# షరతులు ఎత్తివేసి  రైతు రుణమాఫీ చేయాలి

### ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు



బోనకల్, ఆగస్టు 26 (జనంసాక్షి):
షరతులు ఎత్తివేసి రెండుల లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, పిఎంకెస్ నిబంధనలు లాంటి షరతులను ఎత్తివేసి అందరికి రుణమాఫీ తక్షనమే అమలుచేయాలన్నారు. 2 లక్షల పైన ఉన్న రుణం మొత్తాన్ని చెల్లించాలనే నిబంధనను సవరించాలన్నారు. పహాణీ మీద ఇచ్చిన పంట రుణాలను చనిపోయిన రైతుల వంట రుణాలను కూడా భేషరతుగా రద్దు చేయాలని కోరారు. నిర్దిష్ట సమయంలో కుటుంబ నిర్ధారణ, సాంకేతిక సమస్యను పరిష్కరించి అందరికీ రుణమాఫీ అమలుచేయాలన్నారు. ఇప్పటికే అప్పులు పాలైన రైతులు, భూములను అమ్ముకున్నారని, అట్టి వారికి కూడా రుణమాఫీ చేయాలన్నారు. ఒక్కొక రైతుకు రూ. 4 లక్షల పైగా అప్పు ఉందని, ఎటువంటి పంట రుణాలు అందలేదని అట్టి రైతులు రూ. 2 లక్షల పైన ఉన్న అప్పును ఎలా తీర్చుతారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల పైగా అప్పు ఉండి రుణమాఫీ కానీ వారికోసం ప్రత్యేక యాప్ అంటూ రైతులను మభ్యపెట్టేందుకు మరో ప్రయత్నం అన్నారు. ఇప్పటికే రైతుల వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని, ఈ యాప్ రైతులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ఈ డిమాండ్ల సాధనకై నేడు ఉదయం 10 గం.లకు జరిగే ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున్న రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు బోళ్ల ప్రసాదరావు, కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### మాజీ మంత్రి ఆర్డీఆర్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి చల్లగా చూడాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డితో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని అన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో పాటు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించి, పాడిపంటలతో తులతూగేలా చల్లని ఆశీస్సులు అందజేయాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్ పహాడ్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులు గా జి. ఇమ్మానుయేల్



పెన్ పహాడ్, ఆగష్టు26 (జనం సాక్షి ) : మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నికను జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ అధ్యక్షతన సోమవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గల క్రీస్తు ప్రేమ మందిరంలో పెన్ పహాడ్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన జి. ఇమ్మానుయేలు, జి. రవి నాయక్ లు మాట్లాడుతూ, మండలంలోని క్రైస్తవులకు ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలను అందజేయడానికి తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు. అంతేకాక ఎవరైనా బిసిసి సర్టిఫికెట్ పొందడానికి సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే తప్పకుండా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆ విషయంలో సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి తప్పకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండలంలోని ప్రతి గ్రామంలో క్రైస్తవుల సమాధులకు స్థలాలు, మండల కేంద్రంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణం, క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించిన లోన్లు తదితరాంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి క్రైస్తవులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు. తమను నమ్మి పదవులు అప్పగించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకత్వానికి, క్రైస్తవ పాస్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులుగా ఎన్. జీవరత్నం, డి. గోపాల్ నాయక్, చీఫ్ అడ్వైజర్ గా పేరాల రాజరత్నం, గౌరవ సలహాదారులు జె జె సామ్యూల్ సన్, డి. బోయాజ్ నాయక్, ఎల్. లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి. శ్యామ్ దయాకర్, ఉపాధ్యక్షులు కిన్నెర ఇమ్మానుయేలు, సహాయ కార్యదర్శి డి. రవీందర్ నాయక్. కోశాధికారి ఎం. ఏసురత్నం, మండల మీడియా కన్వీనర్ గా మామిడి ఎలీషారాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి. వీరేష్, ఎల్. సైదా నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు ఆర్. ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సైమన్, జిల్లా కోశాధికారి పి. సామ్యూల్ కిరణ్, జిల్లా మీడియా కన్వీనర్ జె.జె. సామ్యూల్ సన్, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జె. డేవిడ్ రాజు, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోకా ఏసురత్నం, పాస్టర్లు పాల్గొన్నారు...

## యువత స్వయం శక్తితో ఎదగాలి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



కొండమల్లేపల్లి, ఆగస్టు 26 ( జనంసాక్షి ) : యువత స్వయం శక్తితో ఎదగాలని ఒకరి మీద ఆధారపడకుండా ఆర్థిక మార్గాలను చూసుకోవాలని యువత స్వయం ఉపాధి పొందుతూ మరికొందరికి జీవనోపాధిని కల్పించాలన్నారు సోమవారం మండల కేంద్రంలో మిస్టర్ చాయ్ పాయింట్ ను ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి నూతన ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఏదో ఒక పని చేసుకోవాలన్నారు ఉద్యోగం రాలేదని ఏపని చేయలేనంటూ ఖాళీగా కూర్చోకుండా స్వయం శక్తితో ఎదగాలని సూచించారు తాను ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి అవకాశాలు చూపించాలని తెలిపారు అనంతరం మిస్టర్ చాయ్ పాయింట్ నిర్వాహకులు ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు వారితోపాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, ఎలిమినేటి సాయి, కామిశెట్టి వెంకటయ్య, శ్రీధర్, శ్రీకాంత్, జగదీష్, చంద్రయ్య, నవీన్, బత్తుల జగదీష్, సైదులు, యాదగిరి, సైదులు, కృష్ణ, పర్వతం కొండలు తదితరులు పాల్గొన్నారు.



## విస్తృతంగా వైద్య శిబిరాలు

**టేకులపల్లి, ఆగస్టు 26 (జనం సాక్షి):**
టేకులపల్లి మండలంలో రోజు రోజుకి వైరల్ ఫీవర్ తో ప్రతి గ్రామంలో మంచం ఎక్కుతున్నారు. సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో పేషంట్లతో కిక్కిరిసిపోతోంది. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రూపులుగా ఏర్పడి పలు గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూవైద్య చికిత్సలు అందిస్తున్నారు. సోమవారం లచ్యాతండా, సింగ్యాతండా, రావులపాడు, ఇప్పల తండా,బోడు, ముక్కంపాడు తండా, టేకుల గుంపు, ముత్యాలంపాడు గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి తగిన చికిత్స అందించి ఇప్పుడు ప్రబలుతున్న గున్య, వైరల్ జ్వరాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తో పాటు పరిశుభ్రమైన ఆహారం నీరు తీసుకోవడం వల్ల చాలా వరకు వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. వ్యాధులు ప్రబలిన తర్వాత బాధపడే కంటే ఆ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వ్యాధులపై అవగాహన కలిగి ఉండడం ముఖ్యమని ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ వైద్య శిబిరాలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా,పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు అమూల్య, రక్షణ, శైలజ,సూపర్వైజర్లు గుజ్జా విజయ,కౌసల్య సింగ్, పోరండ్ల శ్రీనివాస్,నాగు బండి వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు సులోచన, రమా కుమారి, వెంకటరమణ,చంద్రకళ,సుజాత,కృష్ణవేణి, అరుణా దేవి, కళావతి, అనసూయ,లక్ష్మి, సైదమ్మ, మానస, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు 20 దుప్పట్లు పంపిణీ

- లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య జన్మదినాన్ని ఘనంగా జరిపిన లయన్స్ క్లబ్
- సామాజిక సేవలో లయన్స్ సభ్యులు
- బిక్షమయ్యకు మొక్కను అందించి స్వీట్లు తినిపించి శాలువతో ఘనంగా సత్కారం
- బిక్షమయ్యకు శుభాకాంక్షలు తెలియజేసిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ



**దేవరకొండ, ఆగష్టు 26(జనంసాక్షి):**
లయన్స్ సభ్యుల ప్రతి జన్మదినాలు పేదల పాలిట వరాలుగా మారాలని దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ అన్నారు. దేవరకొండ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య 67వ జన్మదిన పురస్కరించుకొని సోమవారం దేవరకొండ లోని బస్టాండ్ వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ జన్మదిన వేడుకలు నాలుగు గోడల మధ్యన కాకుండా నలుగురిలో జరుపుకొని పేదవారికి సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. లయన్స్ సమాజానికి సేవలు అందిస్తూనే ప్రజల ఆదరణ పొందుతుందని, పేద ప్రజల అనుగుణంగా విద్య, వైద్య,ఆరోగ్య కార్యక్రమాలతో పాటు అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని తెలిపారు. బిక్షమయ్య జన్మదినం సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పూల మొక్కను అందించి స్వీట్లు తినిపించారు. సమాజం ఒక దేవాలయం అని సమాజంలోని ప్రజలు దేవుళ్ళని లయన్స్ క్లబ్ విశ్వసిస్తుందని పేర్కొన్నారు. నేడు లయన్స్ క్లబ్ లో పని చేయడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని వారందరికీ స్వాగతం పలుకుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. డబ్బుతో లయన్స్ క్లబ్ లో పనిచేసే ప్రతి ఒక్కరూ దానకర్ణులని దానం కన్నా మిన్న మరొకటి లేదని సమాజానికి మనం ఎంత ఇస్తే తిరిగి మనకు మరింత అందిస్తుందని అది గుర్తెరిగి సంపాదనలో రెండు శాతం సమాజానికి తెలియ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల ప్రభాకర్, చిలుకూరి నిరంజన్ , దాచేపల్లి రాధాకృష్ణ, కొండూరు ఆంజనేయులు, గాజుల ఉషారాణి, డాక్టర్ పి జె సామ్సన్, గుద్దేటి జంగయ్య, చేరుపల్లి జయలక్ష్మి యల్లయ్య, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇవ్వద్దు : సిఐటియు



**నల్గొండటౌన్, ఆగస్టు 26(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ఇవ్వాలనే ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ డిమాండ్ చేశారు.దొడ్డి కొమరయ్య భవన్లో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సమావేశం జిల్లా అధ్యక్షురాలు ఎస్ కే కరీమున్నీసా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లు రాకపోయినా అప్పులు చేసి పిల్లలకు వండిపెట్టి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అయినా ప్రభుత్వం ఏదో ఒక రోజు ఆలోచించి సరైన వేతనం ఇస్తూ, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇస్తుందని ఆశతో పనిచేస్తున్నారని అన్నారు. ఒకపక్క ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలు, మరోపక్క పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలు, కార్మికులకు ఇచ్చే వేతనాలు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ఇచ్చి కార్మికుల ఉపాధిని పోగొట్టాలని ఆలోచన దుర్మార్గమైన చర్య అని అన్నారు. గతంలో అక్షయ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు భోజన సరఫరా చేసిన సందర్భంలో ఎంత అధ్వానంగా ఉందో 2008 కాగ్ నివేదిక వెల్లడించింది. కేంద్రీకృత వంటశాల ద్వారా ఒకే దగ్గర ఉండి సప్లై చేయడం ద్వారా నాణ్యత ఉండదు. పిల్లలకు చేరే సమయానికి పాచి పోయే అవకాశం ఉంటుందని, పిల్లలకు పౌష్టికాహారం అందకుండా పోతుందని అన్నారు. పాఠశాలలోనే కార్మికులు వండడం ద్వారా వేడివేడి ఆహారం తినడానికి అవకాశం ఉంటుందని అనేక అధ్యయనాలు తెలియజేశారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ఇచ్చే ఆలోచన విరమించుకోవాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 10,000 రూపాయల వేతనం, గుర్తింపు కార్డులు, ప్రొసీడింగ్ ఆర్డర్స్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల మధ్యాహ్న భోజన కార్మికుల అందరితో కలిసి చలో కొడంగల్ ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు మహేశ్వరి, దేబోరా, ముత్యాలు, కృష్ణమ్మ, నిర్మల ,అండాలు ,చంద్రశేఖర్ , కె.పద్మ, డి.పార్వతమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలి

### మాజీ ఉపసర్పంచ్ : కాసాల




**చండూర్,ఆగస్టు26, (జనంసాక్షి)** చండూరు మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో గ్రామీణా పశు వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్,బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చండూరు పట్టణంలో గల పశు వైద్య శాల యొక్క దూర భారాన్ని దృష్టిలో పెట్టుకొని గుండ్రపల్లిలో గ్రామీణా పశు వైద్య కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే ఇట్టి గ్రామాన్ని ఆనుకొని ఉన్న చామలపల్లి,పోచంపల్లి, గానుగుపల్లి, లకినేనిగూడెం, చొప్పరి వారి గూడెం గ్రామాల యొక్క మూగజీవాలకు మెరుగైన వైద్య సదుపాయం అందే అవకాశం ఉంటుందన్నారు.అన్ని విధాలా గుండ్రపల్లి గ్రామమే సెంటర్ పాయింట్ అవుతున్నందున ఈ విషయమై ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

## బాలు నాయక్ కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి చిలివేరు స్వామి నందీశ్వర్



కొండమల్లేపల్లి, ఆగస్టు 26 ( జనంసాక్షి ) : గిరిజన కోటాలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన సీనియర్ ప్రజాప్రతినిధులైన దేవరకొండ నియోజకవర్గ గిరిజన ముద్దుబిడ్డ ప్రజలందరూ ఆరాధించే ఆత్మీయ నాయకుడు ఉన్నత విద్యావంతుడు వివాదరహితులు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవిని కేటాయించాలని మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలివేరు స్వామి నందీశ్వర్ పేర్కొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గిరిజన ముద్దుబిడ్డ దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాజకీయాలలో విద్యార్థి దశ నుండి చురుగ్గా పాల్గొని జడ్పిటీసి గా, నియోజకవర్గ ఇంచార్జిగా, రెండు సార్లు ఎమ్మెల్యే గా, జడ్పి చైర్మన్ గా ఎన్నో కీలక పదవులు చేపట్టి సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడికి మంత్రిగా స్థానం కల్పించి గిరిజన బిడ్డలను గౌరవించాలని కోరుతున్నట్లు ఒక ముఖ్య ప్రకటనలో తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 26(జనం సాక్షి): భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు భారత లవ కుమార్ ఆధ్వర్యంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్ మాట్లాడుతూ పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు, మోటే రజిత రాజు, యువజన కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సీత సుధాకర్, భక్తాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ కడవెర వెంకటేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనిగంటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కుడికాల సృజన, చెరుకు అంజయ్య, మందుల యాదగిరి, యువజన నాయకులు రుద్ర చంద్రప్రకాష్, సీనియర్ మహిళ నాయకురాలు ఇబ్రహీంపట్నం అంజమ్మ, యూత్ నాయకులు భోగ నరసింహ, పెంట నవీన్, అటి పాముల ధర్మేందర్, వేముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న సేయింట్ మాథర్ థెరిస్సా జన్మదిన వేడుకలు

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సి. ఐ. వై.సురేందర్ రెడ్డి చేతుల మీదుగా రోగులకు పండ్ల పంపిణి
- బిషప్ రేవ దుర్గం ప్రభాకర్ ఉమ్మడి నల్గొండ జిల్లా (ఏ.ఐ. ఎఫ్.యం. టి.యస్. ఓ )అధ్యక్షులు



**పెన్ పహాడ్ ఆగస్ట్ 26 (జనం సాక్షి) :** పెన్ పహాడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మదర్ థెరిస్సా 114 వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మదర్ థెరిస్సా సోషల్ ఆర్గనైజేషన్ నల్గొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిషప్ రేవ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట రూరల్ సి ఐ.వై సురేందర్ రెడ్డి చేతుల మీదుగా రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ తెరిస్సా సేవలు చిరస్మరణీయం అనీ సమాజంలో ఆమె సేవా ప్రపంచనీకే ఆదర్శం అనీ అన్నారు,ఈ సందర్భంగా బిషప్ రేవ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ మదర్ థెరిసా (ఆగస్టు 26, 1910 – సెప్టెంబర్ 5, 1997), ఆగ్నీస్ గోక్షా బొజాక్షు గా జన్మించిన అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసిని. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారతదేశంలోని (కలకత్తా) లో, 1950 లో స్థాపించింది. 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు,(కుష్టు) రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసింది. 1970 సంవత్సరం నాటికి మానవతా వాదిగా, పేద ప్రజలు, నిస్సహాయుల అనుకూలురాలిగా అంతర్జాతీయ కీర్తి పొందింది. ఈమె తన మానవ సేవకు గాను 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని, 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందిందనీ.మదర్ థెరిసా మిషనరీస్ ఆఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, హెచ్ఐవి/ ఎయిడ్స్, కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, గృహాలను, ఆహార కేంద్రాలను, బాలల, కుటుంబ సలహా కార్యక్రమాలను, అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించిందనీ.ఆమె అనేక మంది వ్యక్తులు, ప్రభుత్వాలు, సంస్థలచే ప్రశంసలు పొందిందని,ఆమె మరణానంతరం పోప్ జాన్ పాల్ చే దైవ ఆశీర్వాదం (బీటిఫికేషన్),సెయింట్ బ్లెస్డ్ థెరెసా ఆఫ్ కలకత్తా బిరుదు పొందిందనీ అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై పెరిక రవీందర్, డాక్టర్ ప్రవంతి, రెవ. డా. పి. జాన్ మార్క్ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శి రెవ. ధరవత్ లాకు నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. దేవతోటి జాన్ ప్రకాష్, నియోజకవర్గం గౌరవ సలహా దారులు రెవ. బొక్క ఏలీయా రాజు, పాస్టర్ యల్లు ప్రభాకర్, ఏర్పుల క్రిస్టోఫర్,రెవ. డా. పంది మార్క్,పాస్టర్ కొండేటి లాజర్,బ్రదర్ చెరుకు బాబు రావు,పాస్టర్ ఒగ్గు ప్రవీణ్, పాస్టర్ మొరుగురి రూబెన్, రెంటాల విజయమ్మ,ప్రకాష్ పాల్, జాషువా, గిద్యోన్, క్రిష్టఫర్,రాజు,బచ్చలకూరి ఆనంద్ బాబు, బానోత్ సుధాకర్, యడవెల్లి అబ్రాహాము,పాస్టర్ పాముల సంజీవ, బాణాల సైమాన్ తదితరులు పాల్గొన్నారు...

# షెడ్యూల్డ్ తేగల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## బడ్జెట్లో 350 కోట్లు కేటాయింపు పథకాలపై గిరిజన అధికారులతో సమావేశం

### తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబల్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్



నల్గొండ బ్యూరో,ఆగస్టు 26, (జనం సాక్షి)
వివిధ పథకాల కింద షెడ్యూల్డ్ తెగల లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్లో 350 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబల్ కో–ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ తెలిపారు.సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో షెడ్యూల్ తెగల అభివృద్ధికై జిల్లాలో అమలు చేస్తున్న పథకాలపై గిరిజన సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు.
అనంతరం విలేకరుల ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని,ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో గిరిజనల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు,వారికి కల్పించాల్సిన సౌకర్యాల పై చర్చించే నిమిత్తం జిల్లాకు వచ్చినట్లు తెలిపారు.ఇదివరకే ఉమ్మడి వరంగల్,ఖమ్మం జిల్లాలలో పర్యటించడమే కాకుండా,ఐటీడీఏలలోసమావేశాలు సైతం ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామని,ఈనెల 30న హైదరాబాదులో రాష్ట్రస్థాయిలో గిరిజన సంఘాల నాయకులతో చర్చించి వారి అభిప్రాయాన్ని తీసు కొనున్నామని, 31న గిరిజన ప్రజాప్రతినిధులతో సమీక్షించనున్నమని, సెప్టెంబర్ 4న కొత్త బడ్జెట్లో కేటాయించిన 350 కోట్ల రూపాయల నిధుల ప్రకారం ఎలాంటి ప్రతిపాదనలు సిద్ధం చేయాలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. అక్టోబర్ లో ఆర్థిక చేయూత, చిన్న మధ్య తరహా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ప్రోత్సాహ పథకం, భూమి అభివృద్ధి పథకాల కింద లబ్ధిదారుల ఎంపికై నోటిఫికేషన్ జారీ చేస్తామని,మహిళలు,నిరుద్యోగ యువతీ యువకులు,చదువుకున్న వారికి ఈ పథకాల కింద లబ్ధి చేకూర్చున్నట్లు ఆయన వెల్లడించారు.నెలలోపు ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి నవంబర్లో వారికి ఆర్థిక సహాయం అందించనున్నట్లుతెలిపారు.ఇందుకుగాను యుద్ధప్రతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.గత ప్రభుత్వ హయం లో గిరిజనుల అభివృద్ధికి రూపాయి కేటాయించలేదని అన్నారు. గత ప్రభుత్వం ట్రైకార్ కింద ఎంపిక చేసిన లగ్ధిదారులకు సహకారం అందించేందుకు తమ ప్రభుత్వం 426 కోట్లు మంజూరు చేయడమే కాకుండా,410 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు.గతంలో పెండింగ్లో ఉన్న యూనిట్లన్నింటిని మంజూరు చేస్తామని,అలాగే కొత్త బడ్జెట్ ప్రకారం ప్రతిపాదనలు తీసుకుంటామని ఆయన తెలిపారు.గిరిజనులకు పోడు భూములపై ఆయన మాట్లాడుతూ చట్టప్రకారం దున్నుకొంటున్నవారికి భూములు ఇస్తామని,గతంలో ఇందిరాగాంధీ హయాంలో ఎస్సీ,ఎస్టీలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను ఇవ్వడం జరిగిందని,వాటన్నింటికీ పూర్తిస్థాయి పట్టాలు,హక్కులు కల్పించాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన వెల్లడించారు.జిల్లా గిరిజన సంక్షేమ ఇంచార్జ్ అధికారి,హౌసింగ్ పిడి రాజ్ కుమార్,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు,ఆర్డిఓ రవి,డిఎస్పి శివరాం రెడ్డి,శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.



సూర్యాపేట ఎస్ఎల్వీఎస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



రామన్నపేట,క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో




రామన్నపేట వివేకానంద హై స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధ దంపతులకు నిత్యవసర సరుకులు పంపిణీ

నేరేడుచర్ల, ఆగస్టు 26 (జనంసాక్షి)న్యూస్:
మండలంలోని జానలదిన్న గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు ఎల్.వెంకటేశం, తిరుపతమ్మ కొంత కాలంగా అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సభ్యులు తక్షణ సహాయంగా బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు, ఖర్చులకు నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రామస్వామి, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పేదవారికి, ఆపదలో ఉన్న వారికి సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు.సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ ముందు వరుసలో ఉంటుందన్నారు. లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ ఇల్లు సరిగా లేని వృద్ధ దంపతులు అనారోగ్యంతో బాధపడుతున్న దీనస్థితికి స్పందించిన తక్కెళ్ళ నాగార్జునను అభినందించారు. ఆపదలో ఉన్న వాళ్ళకు మానవతా దృక్పథంతో స్పందించి లయన్స్ క్లబ్ ద్వారా సహాయం అందించాలని కోరారు.కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బసవ కోటేశ్వరరావు,గంట రంగారెడ్డి, చిలక రాజు శ్రీను, కొమ్ము సైదులు, కర్రీ సతీష్ రెడ్డి,గ్రామస్తులు గుండెబోయిన భాస్కర్ కమలమ్మ,లక్ష్మి, సోమయ్య, కాశయ్య, పున్నమ్మ, వజ్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూస్ అందజేత

చిట్యాల ఆగస్ట్ 26(జనం సాక్షి)
చిట్యాల మండలము వనిపాకల గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సుమారు25 వేల రూపాయల విలువగల షూస్ రెండు జతల సాక్స్ కృష్ణాష్టమి సందర్భంగా బహుకరించిన భాస్కర్ హాస్పిటల్ డాక్టర్ రాచకొండ భాస్కరాచారి, శిరీష దంపతులు అనంతరము డాక్టర్ దంపతులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాణాల శ్రీనయా చారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దంతూరి సైదులు చోల్లేటి నరసింహ చారి మరియు మహేందర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు





కోదాడ పట్టణంలో

## తండ్రికి తల కొరివి పెట్టిన తనయ

### - పేదోడి అంత్యక్రియలను జరిపించిన సామాజిక కార్యకర్త గంధం సైదులు



మునగాల, ఆగష్టు 26(జనంసాక్షి):
గత ఆదివారం బరాఖత్ గూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుంజ ఎల్లయ్య ఏ వడ్డెర ఎల్లయ్య అంత్యక్రియలు సోమవారం జరిగాయి. అతనికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు లేకపోవడంతో వారిలో పెద్ద కూతురైన నాగమ్మ తండ్రికి తలకొరివి పెట్టింది. ఇది చూసిన ప్రజలు కంటతడి పెట్టారు. పేదోడి అంత్యక్రియలను దగ్గరుండి జరిపించిన సామాజిక కార్యకర్త గంధం సైదులును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త గంధం సైదులు, మునగాల మాజీ వార్డు మెంబర్లు దేవరం శ్రీనివాస్ రెడ్డి, సాలె రవి, గొట్టిపర్తి ప్రసాద్, బొల్లం ధనమూర్తి, గుంజ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మెప్పుకోసం నాయకుల తిప్పలు

### ఉట్టికొట్టే వేడుకల్లో నిరాశకు గురైన భక్తులు

చంద్రుగొండ ఆగస్టు 26 (జనంసాక్షి ):
శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి జరిగిన ఉట్టికొట్టే వేడుకల్లో కొంతమంది మండలానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే మెప్పు కోసం తాపత్రయపడ్డారంటూ విమర్శలు వచ్చాయి. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం వద్ద జరిగిన ఉట్టి కొట్టు కార్యక్రమానికి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ హాజరయ్యారు. అంతవరకు బాగానే ఉన్న ఎమ్మెల్యే సమక్షంలో ఉట్టికొట్టే వేడుక కన్నుల పండుగగా జరిపించాల్సింది పోయి హడావుడిగా వేడుకలను ముగించేశారనే విమర్శలు వచ్చాయి . వేడుకలను తిలకించేందుకు ఆశగా వచ్చిన భక్తులు నిరాశతో వెను తిరిగారంటూ కొంతమంది బహిరంగంగా చెప్పుకున్నారు.

### యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ కోదాడ ఆధ్వర్యంలో

# ఘనంగామదర్ తెరిసా జయంతి వేడుకలు



**కోదాడ రూరల్ ఆగస్టు 26(జనం సాక్షి):** స్థానిక నయానగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో కోదాడ వారి ఆధ్వర్యంలో భారతరత్న త్యాగాల పెన్నిధి కరుణామూర్తి సెయింట్ భారతరత్న మదర్ తెరిసా 114వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. అసోసియేషన్ అధ్యక్షులు రెవ డాక్టర్ వి ఏసయ్య మాట్లాడుతూ మదర్ తెరిసా సేవలు శిరస్మరణీయమని ఇండియా దేశం కలకత్తా రాష్ట్రంలో కుష్ఠోగులకు పేదలకు అనారోగ్యం ఉన్నవారికి ఎంతో సేవ చేశారని వారి సేవను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రదానం చేసిందని ఈమె ప్రపంచానికే గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ శారిటి ని భారతదేశంలో ఇతర దేశాల్లో వ్యాపింపచేసేన ఘనురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు శ్రీమతి వంటపాక ఏసయ్య ప్రతి ఒక్కరూ మదర్ తెరిసా ను ఆదర్శం చేసుకోవాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీనివాసగౌడ్ జి ఆర్ అబ్రహం ఎం సుందర్రావు ఆనంద్ నాయక్ రాజేష్ ప్రభుదాస్ యవనస్తులు రాహుల్ రాంబాబు మోజస్ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పోల్‌లో రసవత్తరంగా మారనున్న లోకల్ పోరు

### సై అంటే సై అంటున్న ఆశావహులు

### గతంలో మాదిరే సర్పంచ్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉండే అవకాశం




**గుర్రంపోడు (జనంసాక్షి):**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోల్ లో పంచాయతీ ఎన్నికల పోరు రసవత్తరంగా మారనుంది. వచ్చే రిజర్వేషన్ లను బట్టి త్రిముఖ పోరా,చతుర్ముఖ పోరా అనేది తెలిసే అవకాశం ఉంది.రిజర్వేషన్ జనరల్ వస్తే గత ఎన్నికల్లో పోటీ చేసిన తాజా మాజీ సర్పంచ్ జ్యోతి లింగారెడ్డి, బైరవోని నగేష్,ఐతగొని కృష్ణగౌడ్ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకుడు కొత్త నాగరాజు పోటీ చేసే అవకాశం ఉంది.రిజర్వేషన్ బీసీ వస్తే లింగారెడ్డి మినహా మిగతా ముగ్గురు బరిలో ఉండే అవకాశం ఉంది.వీరితో పాటు బిఆర్ఎస్ నుండి యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఒకరు,అధికార పార్టీకి చెందిన మరో బీసీ నేత పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. ఏదేమైనా గతంలో మాదిరే త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉంది. ప్రజలు ప్రలోభాలకు లోనుకాకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకుడికి పట్టం కట్టాలని కోరుకుందాం.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి.. పుట్ల శ్రీనివాస్

చింతపల్లి, ఆగస్టు 26(జనంసాక్షి):
వ్యాధులు ప్రబలకుండా ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు పరిశుభ్రతను పాటించి, జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం వీటి నగర్ ప్రభుత్వ. ఆస్పత్రిని సందర్శించి,రికార్డులను పరిశీలించారు. డెంగ్యూ కేసుల గురించి వాకబు చేసి,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు, ఆయన మాట్లాడుతూ తాగునీరు కలుషితం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్రామాల్లో శానిటైజేషన్ ఎప్పటికప్పుడు చేస్తూ ఉండాలని అన్నారు. ప్రజలు అనారోగ్య బారిన పడకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

# సిపిఎం పార్టీ కోసం అనసూర్యమ్మ చేసిన త్యాగం మరువలేనిది

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



**మునగాల, ఆగష్టు 26 (జనంసాక్షి):** సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం మునగాల మండలం నర్సింహుల గూడెం గ్రామంలో సిపిఎం పార్టీ కోసం కామ్రేడ్ ముదిరెడ్డి అనసూర్యమ్మ చేసిన త్యాగం మరువలేనిదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముదిరెడ్డి అనసూర్యమ్మ కుటుంబాన్ని వారు సోమవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అనసూర్యమ్మ కుమారులు కామ్రేడ్ ముదిరెడ్డి ఆదిరెడ్డి కామ్రేడ్ ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న క్రమంలో హత్యలకు గురైనా గాని మొక్కవోని ధైర్యంతో ఆమె పార్టీ కోసం పని చేశారని అన్నారు. కుమారులు భర్త చనిపోయినా తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికిన మహా యోధురాలు అనసూర్యమ్మ అని పేర్కొన్నారు. పార్టీ కోసం కుటుంబాన్ని త్యాగం చేసిన అనసూర్యమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. అనసూర్యమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి జూలకంటి కొండారెడ్డి, శాఖ కార్యదర్శి మారం వెంకటరెడ్డి, అనసూర్యమ్మ కుమారులు ముదిరెడ్డి విద్యాసాగర్ రెడ్డి, కూతురు బోళ్ల శోభ, యువజన నాయకులు సాయి తేజ, సూర్య తేజ, కోట చిన్న గోపి తదితరులు పాల్గొన్నారు.




# ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**ఆత్మకూరు యస్ (జనంసాక్షి):**
అత్యాయత్నం చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన ఆత్మకూర్ శివారులోని ఐకెపి సెంటర్ పరిసరాలలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెమ్మికల్ కు చెందిన పెద్దింటి సైదులు మరియు వేల్పుల వంశీ లను అదే గ్రామానికీ చెందిన వీరబోయిన భారత్ మరియు కోడిదల వంశిలు పాతకక్ష్యాలు మనసులో పెట్టుకొని చంపాలని ఉద్దేశ్యం తో ఆత్మకూరు శివారు లో ఐకేపీ మద్యం బాటిల్ పగలకొట్టి పెద్దింటి సైదులు కు మెడమీద పొడిచి గాయపరచగా అడ్డుకోపోబియిన వేల్పుల వంశీ ని ఛాతి పై పొడవగా ఇద్దరికీ గాయాలు అయినాయి ఇట్టి సంఘటన పై %ూవఎజ్ ఎబతీఎవతీ% క్రింద కేసునమోదు చేసుకొని దర్యాప్తు లో భాగంగా ఈ రోజు నిందితులు ఇద్దరిని పట్టుబడి చేసి విచారించగా వీరబోయిన భారత్ ను గత సవంత్సరం పండగ సందర్భమగా పెద్దుంటి సైదులు గొడవ పడి కొట్టడం జరిగింది ఇట్టి పాత గొడవను మనసులో పెట్టుకుని నిన్న మధ్యాహ్నం భరత్ మరియు శివ బైక్ తో కట్ కొట్టి వంశీ మరియు సైదులు తో గొడవపడినారు మరలా భారత్ మరియు శివ లు మద్యం త్రాగడానికి ఆత్మకూరు గ్రామ శివారులో కి వచ్చి వంశీ కి మరియు సైదులు కి ఫోన్ చేసి మాట్లాడుదామని పిలిచి చంపాలనే ఉద్దేశ్యం తో శివ పట్టుకోగా భరత్ మద్యం సీసా పగలగొట్టి వారిద్దరూ పై దాడి చేసి పారిపోయినారు సోమవారం నిందితులను పట్టుబడి చేసి వారి పొడవడానికి ఉపయోగించిన మద్యం సీసా మరియు పల్సర్ బైక్ ను స్వాదీనపరచుకొని నిందితులు ఇద్దరిని రిమాండ్ నిమ్మిత్తం కోర్ట్ కు పంపనైనది .. SIఆత్మకూరు (యస్ )సైదులు తెలిపారు

# పి ఆర్ టి యు టి ఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక..

### అధ్యక్షులు సంధ్యల వినోద్ ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాస్





పెన్ పహాడ్ మండలం ఆగస్టు 26 (జనం సాక్షి) :
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, గౌరవ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు, మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, మాజీ గౌరవ అధ్యక్షులు కందుకూరి శివశంకర్ సమక్షంలో నూతన మండల కమిటీ ఎన్నిక చేశారు మండల అధ్యక్షులు గా సంధ్యాల వినోద్, ప్రధానకార్యదర్శి గా నల్ల శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షులు గా బైరెడ్డి భద్రారెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా మొగిలి సావిత్రి,ఉపాధ్యక్షులు గా దార నాగయ్య, మహిళా కార్యదర్శి గా తన్నీరు ప్రమీల, కార్యదర్శి గా మన్నె రామిరెడ్డి లను ఎన్నుకున్నారు... ఈ కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నెమ్మని వెంకటేశ్వర్లు, అల్లాడి సత్యనారాయణ, గోదేశి దయాకర్,, గోపగాని యాదగిరి,మామిడి వెంకటయ్య,రాష్ట్ర కార్యదర్శి రాచూరి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కోనుగంటి గవాస్కర్ రెడ్డి, శ్రీపాద ఉపేందర్, గునగంటి శ్రీనివాస్, జడ్పీహెచ్ఎస్ లింగాల జి హెచ్ ఎం వంగూరి యుగేందర్, మాజీ మండల అధ్యక్షులు నెమ్మని నాగేశ్వరావు, సీనియర్ సభ్యులు మహమ్మద్ జమాల్ షరీఫ్,యరగాని లింగయ్య, యర్రంశెట్టి ఉపేందర్, వీరబోయిన నాగయ్య,శ్రీకాంత్, రవి,అమరేందర్, యాదగిరి,జాన్, సక్రు, బిక్షం, త్రివేద, శోభన్,కృష్ణయ్య మహిళా ఉపాధ్యాయురాళ్లు నాగలక్ష్మి, మాధురి భవాని,వాణి, వనజ , సరిత, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు..



భద్రాచలంలో..





మణుగూరు,హార్ట్ ఫుల్ నెస్ ఆధ్వర్యంలో ..



చంద్రుగొండ. .



సూర్యాపేట లో..





బూర్గంపహాడ్ లో..




కోదాడ లో  మాస్టర్ మైండ్స్ పాఠశాలలో









టేకులపల్లి మండలంలో  గ్రామాలలో చిన్నారులను చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో ఎంతో చక్కగా అలంకరణ చేసి చూపరులకు కనువిందులను చేశారు.



# నిరుపేద మహిళా వైద్యానికి గౌసుద్దీన్ వితరణ

కారేపల్లి, అగష్టు26(జనంసాక్షి) :
కారేపల్లి అంబేద్కర్‌నగర్ కాలనీ లో అనారోగ్యంతో బాధపడుతున్న చింతల వజ్రామ్మ వైద్యానికి బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్ సోమవారం ఆర్థిక సాయం చేశారు. వజ్రమ్మ భర్త చింతల చిన్న శ్రీను ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఈక్రమంలో వజ్రమ్మకు వెన్నుపూస వ్యాధితో బాధపడుతూ వైద్యానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న గౌసుద్దీన్ తన ఔదర్యం చాటుతూ వజ్రమ్మను పరామర్శించి ఆమె వైద్యానికి రూ.5వేలను అందజేశారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఎండి ఖలీలుల్లాఖాన్, ఆదెర్ల రామారావు మేస్త్రీ ఉపేందర్, గజ్జల శ్రీనివాసరావు, చింతల శీను, రాముల,ు కేసగాని బాలకఅష్ణ, ఎరగడ్డి ఉపేందర్, కాకాటి వినీత్ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక కార్యకర్త ఆదెర్ల శంకర్‌కు అవార్డు

## చైతన్య శీలి ఆదెర్ల శంకర్‌రావు



కారేపల్లి, అగష్టు26(జనంసాక్షి): కారేపల్లి కి చెందిన సామాజిక కార్యకర్త కళాకారుడు ఆదెర్ల శంకర్‌రావు మధర్‌థెరిసా గోల్డ్‌మెడల్ అవార్డు పొందాడు. తన కళల ద్వారా ప్రజలను చైతన్యం చేయటంలో శంకర్ చేసిన కృషికి అవార్డును అందుకున్నారు. న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ సోమవారం హైదారాబాద్‌లో ఏర్పాటు చేసిన వేడుకలో ఆదెర్లశంకర్ బిషఫ్ డాక్టర్ జోసెఫ్ పాలంగి చేతచుల మీదిగా అవార్డును అందుకున్నారు. సాధారణ పౌరుడిగా ఉంటూ సామాజిక కార్యకర్తగా సమాజాన్ని పట్టి పీడిస్తున్న హెచ్‌ఐవీ నిర్మూలనపై గజ్జెగట్టి, వేషం ధరించి అనేక ప్రజాచైతన్య సదస్సులను నిర్వహించారు. ప్రజాసముహం కనిపిస్తే చాలు తనదైన శైలీలో జీవితంపై పాటలు పాడుతూ అనందమయమైన జీవితాన్ని క్షనం సుఖం కోసం ఆహుతి చేసుకోవద్దంటూ హితవు పలికివాడు. జర్నలిస్టుగా, చాయ్ వాలా, లింక్ వర్కర్‌గా పని చేస్తూ తన మోటర్ సైకిల్‌కి ముందు హెచ్‌ఐవీపై స్లోగన్స్ తో నిత్య చైతన్య శీలిగా మెలుగుతున్నాడు. అతని సేవను గుర్తించిన న్యూలైఫ్ థియోలాజీ యూనివర్సిటీ మధర్‌థెరిసా గోల్ట్‌మెడల్‌తో సత్కరించింది. ఆవార్డును ప్రముఖులు జాన్ వెస్లీ, శామ్యూల్, అర్తి శ్యామ్సన్ , పాలంగి దీపక్ జోసప్ ఫక్రుద్దీన్, ప్రొఫెసర్ ఆదెర్ల నాగేశ్వరరావు సమక్షంలో అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న ఆదెర్ల శంకర్‌ను తోటి జర్నలిస్టులు, అధికారులు, గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కారేపల్లి, అగష్టు26(జనంసాక్షి) : కారేపల్లి మండల కొత్త కమలాపురంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సిఫార్స్‌తో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్‌లను కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో లబ్ధిదారులనై కర్నాటీ తిరుపతమ్మ, సాయిన్ని రాంబాయి, ఆళ్ల శ్రీనివాసరావులకు చెక్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గమిడి నరసింహారావు, వడ్డే అనంతరామయ్య, రేపాల రామయ్య, వేగినాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# కారేపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి

## రాధాకృష్ణుల వేషాధారణలో చిన్నారులు

కారేపల్లి, అగష్టు26(జనంసాక్షి) :
శ్రీకృష్ణ జన్మాష్టమిని సోమవారం కారేపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. కారేపల్లి, మాణిక్యారం గుడితండా లలో యువకులు ఉత్సహంగా ఉట్టి కోట్టు వేడుకలలో పాల్గని సందడి చేశారు. గుడితండాలో ఉత్సహ కమిటి చైర్మన్ భూక్యా రాంబాబు ఆధ్వర్యంలో ఉట్టి కొట్టిన యువకులకు బహుమతులు అందజేశారు. ఇండ్లలో తల్లిదండ్రులు తమ చిన్నారులను శ్రీకృష్ణుడు,రాధా వేషాధారణ అలంకరించి మురిసి పోయారు. ఇండ్లలోనే బమ్మల కొలువులను పెట్టి శ్రీకృష్ణుడికి స్వాగతం ఫలికుతున్నట్లు అలకరించారు. కారేపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో కృష్టాజన్మాష్టమి పురష్కరించుకోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గాంధీనగర్‌లో ఉరేసుకోని వ్యక్తి ఆత్మహత్య

కారేపల్లి, అగష్టు26(జనంసాక్షి):



మద్యానికి బానిసైన వ్యక్తి ఉరేసుకోని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం కారేపల్లి మండలం గాంధీనగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఎల్లెబోయిన అన్వేష్ దొర(32) నిత్యం మద్యం సేవిస్తూ దానికి బానిసైనాడు. కుటుంబాన్ని సైతం పట్టించుకోక పోవటంతో ఇటివల భార్య పుట్టింటికి వెళ్ళింది. దీంతో మరింత మద్యం సేవిస్తున్న అన్వేష్ దొర సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకున్నాడు. చేను పనులకు వెళ్ళిన వచ్చిన తల్లిదండ్రులు ఇంట్లో చూడగా అన్వేష్‌దొర ఉరికి వ్రేలాడుతు కనిపించాడు. చుట్టుపక్కల వారి సహాయంతో దింపి చూడగా అప్పటికే మృతి చెందాడు. మృతుని తల్లి రాంబాయి ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

కారేపల్లి, అగష్టు26 (జనంసాక్షి) :
కారేపల్లి మండలం చెన్నంగులగడ్డ లో సోమవారం పోలీసులు రేషన్ బియ్యం పట్టుకున్నారు. చెన్నంగులగడ్డలోని ఓ ఇంటిలో రేషన్ బియ్యం నిల్వ చేశారనే విశ్వాసనీయ సమాచారంతో టాస్క్ పోర్స్, కారేపల్లి పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. ఇంట్లో 80 క్వింటాళ్ల బియ్యం 160 సూపర్ బస్తాలలో నిల్వ ఉంచారు. బత్తుల సంతోష్, ఆవుల సంపత్, బత్తుల రాజు, బత్తుల నవీన్ లు రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించి ఎక్కువ ధరకు విక్రయాలు చేస్తున్నారు. నిందితులపై కారేపల్లి పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

# కాటూరి లీగల్ అసోసియేట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొత్వాల



పాల్వంచ, ఆగస్టు 26 (జనంసాక్షి): పాల్వంచ పట్టణ పరిధిలోని నలుగురు లాయర్లు నూతనంగా ఏర్పాటు చేసిన కాటూరి లీగల్ అసోసియేట్స్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచకు చెందిన లాయర్లు కాటూరి సంజీవరావు, నరసింహ చారి, కాటూరిరోహిత్, బిందు ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో కోర్టులకు సంబందించిన సలహాలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్‌అధ్యక్షులు వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, వాసుమల్ల సుందర్ రావు,పులి సత్యనారాయణ, చాంద్ పాషా, ఓలపల్లి రాంబాబు, మల్సూర్, ప్రభాకర్, తొగ్గూడెం కేసరి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పిఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



పాల్వంచ, ఆగస్టు 26 (జనంసాక్షి):
ఈనెల 31, సెప్టెంబర్ 1,2 తేదీలలో హైదరాబాదులో జరిగే ప్రగతి శీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర 7వ మహాసభల గోడ ప్రతులను సోమవారం ఆవిష్కరించడం జరిగింది. సోమవారం జరిగిన పోస్టర్ ఆవిష్కరణ, ప్రచార కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సోమ వినోద మాట్లాడుతూపిఓడబ్ల్యూ ఏర్పడి 50 వసంతాలు దాటిందని 50 సంవత్సరాలలో మహిళలపై జరుగుతున్న దారుణాలపై అనేక ప్రజా ఘటనలపై విరోచిత పోరాటలు నిర్వహించి విజయాలు సాధించిందని ఆమె అన్నారు. నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలని చిన్నచూపు చూస్తూ కించపరిచే విధంగా చూస్తుందని ఆమె అన్నారు ఆదివాసీ మహిళలపై పట్టణాల్లో మహిళలపై దాడులు జరుగుతున్నాయని, మహిళలకు ఎక్కడ రక్షణ లేకుండా పోతుందని రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలే పురుషాధిపత్యం చూపిస్తుందని తెలిపారు. ఈ సమాజంలోమహిళలపై జరుగుతున్న వేధింపులకు నిరసనగా పి ఓ డబ్ల్యు అనేక ఉద్యమాలు చేసిందని అనేక మంది మహిళలకు భరోసాగా నిలిచిందని అన్నారు. మహిళల కోసం వారి హక్కుల కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఏడవ మహాసభలకు మహిళలు అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమ, వెంకటమ్మ, నాగమ్మ, రంగమ్మ, ఎల్లమ్మ, గేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా జాల వెంకటయ్య

## పార్టీకి చేసిన సేవలు గుర్తింపుగా అధ్యక్ష పదవి



మర్రిగూడ, ఆగస్టు 26, జనం సాక్షి:
కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా జాల వెంకటయ్య ఎన్నికయ్యారు, మునుగోడు ఎమ్మెల్యే కోమట్టిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిగూడ మండలంలోని కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా జాల వెంకటయ్యను ఎన్ను కోవడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీను హాజరైకొండూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జల వెంకటయ్య కు నియామక పత్రాన్ని అందించారు, ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ బాయికాడి కొండల్, మాజీ సర్పంచ్ ఉడుగు అంజయ్య, సీనియర్ నాయకులు తన్నరు యాదయ్య,బండి యాదయ్య, ఉడుగు శ్రీను,వల్లపు లచ్చయ్య, దండుల కృష్ణ, కొండల్,చెరుకు యాదయ్య, నర్సింహ ,ఎండి గఫూర్, జరుపుల శంకర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో బంగారం చోరీ



చిట్యాల ఆగస్ట్ 26(జనం సాక్షి) చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు సంతోష్ నగర్ కాలనీ లో తాళం వేసి ఉన్న ఇంటిలో దొంగలు బంగారం చోరీ చేయడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఐనపూడి సునీత భర్త చంద్రశేఖర్ శనివారం ఖమ్మం జిల్లా వైరా లో ఉంటున్న తన తండ్రి దగ్గరికి వెళ్లి తిరిగి సోమవారం వచ్చి చూడగా ఇంటి లోపల బీరువా తాళాలు పగలగొట్టి వస్తువులు చెల్లా చదురుగా ఉండటాన్ని గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై 2 లింగయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం ని పిలిపించి పరిశీలన చేయించడం జరిగింది. ఈ ఘటనలో 7తులాల బంగారం, 3వేల నగదు పోయినట్లు బాధితురాలు తెలిపిందని ఈ ఘటనపై బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.